సిద్ధిపేట | శనివారం | 15-11-2025 | సంపుటి: 3 | సంచిక: 168 | పేజీలు: 8 | వెల:రూ.2/- https:yaadharthavaadhi.in ఎడిటర్: బింగి నర్సయ్య
CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, NIZAMBAD, MAHBOOBNAGAR, KARNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAMUNDRY, VIZAG

# బీహార్‌లో ఏన్డీయే సునామీ

## 202 సీట్లు గెల్చుకున్న ఏన్డీయే కూటమి

ఘోరంగా పరాజయం పాలైన మహాఘట్‌బంధన్
ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ
కూటమికి అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

**పాట్నా, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బీజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఒరకంగా చెప్పాలంటే సునామీ సృష్టించింది. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని 2



## కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం

బీహార్ ఫలితాలే ఇందుకు నిదర్శనం - దేశం పట్ల ఆ పార్టీకి విజన్ లేదు
విధ్వంస రాజకీయాలను నమ్ముకున్న కాంగ్రెస్ - ఓట్ చోరీ పేరుతో ఎన్నికల సంఘంపై ఫిర్యాదులు
బీహార్ తరవాత ఇప్పుడు తమ దృష్టి ఇక బెంగాల్‌పైనే - బిజెపి కార్యక్రమంలో విజయోత్సాహంలో ప్రధాని మోడీ 5



5

## స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ

### అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి హాజరు

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో శుక్రవారం విచారణ జరిగింది.

## మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు

### రేపటి నుంచి సర్వీసులు ప్రారంభం

5


# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం

## భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ సత్తా చాటింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు. మొత్తం అన్ని రౌండ్లలోనూ కాంగ్రెస్ ఆధిక్యత కొనసాగింది. ఈ పోరులో బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోగా.. బీజేపీ డిపాజిట్ గల్లంతయ్యింది.

రెండోస్థానంలో నిలిచిన మాగంటి సునీత
డిపాజిట్ కోల్పోయిన బీజేపీఅభ్యర్థి దీపక్ రెడ్డి

**హైదరాబాద్, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 :** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ చరిత్రలోనే ఇది అత్యధిక మె జార్టీ కావడం గమనార్హం. ఇకపోతే ఈ స్థానంలో పోటీచేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రద ర్శించారు.



03

## జూబ్లీహిల్స్ ప్రజల విలక్షణమైన తీర్పు




మా పాలనను గమనించి ఓటేశారు
మీడియా సమావేశంలో సీఎం రేవంత్ వెల్లడి 2

## ఫలించిన సీఎం రేవంత్ వ్యూహం

జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్‌లో ఉత్సాహం
వరుసగా రెండుసీట్లు గెలుచుకున్న ఘనత 03

## అభివృద్ధి, సంక్షేమంలో బాబు రోల్ మోడల్

హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చి దిద్దారు
మోడీ నేతృత్వంలో అర్థికాభివృద్ధి భారత్ దూకుడు
విశాఖ సీఐఐ సదస్సులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



**విశాఖపట్నం , యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 :** అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు-రు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు .30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు.

## గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం

2047 స్వర్ణాంధ్ర విజన్‌తో సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం
విజనరీ సీఎం చంద్రబాబు వల్లే ఇదంతా సాధ్యం
ఏపీ గురించే కాకుండా దేశం గురించి ఆలోచించే నేత చంద్రబాబు
సీఐఐ సదస్సులో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్



2



3

## నేడు బీహార్.. రేపు బెంగాల్

బీహార్‌లో సొంతంగా 92 స్థానాల్లో గెలుపు
జూబ్లీహిల్స్‌లో గెలిచింది ఎఐఎం మాత్రమే
మీడియా సమావేశంలో కేంద్రమంత్రి బండి

## జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఎన్నిక

అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది
ఓటమితో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత



3

## రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు

సీఎస్‌తో ఏడీబీ ప్రతినిధుల చర్చలు
ప్రభుత్వ ప్రాజెక్ట్‌లపై సమావేశం 5



బీహార్ ఎన్నికల ఫలితాలు మొత్తం కేవలం మోడీ, అమిత్ షాల వ్యూహంలోనే నడిచాయి. వారిద్దరే ప్రధాన ప్రచారకులుగా ముందుండి నడిచారు. నితీశ్ కుమార్‌ను ముందు నిలబెట్టి యుద్ధం చేసింది ఈ ఇద్దరే అని చెప్పడంలో సందేహం లేదు. నిజానికి బిజెపికి పూర్తి మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నా, నితీశ్‌ను వదులు కోరాదన్న నిర్ణయంతో ముందుకు సాగిన తీరు చూస్తే..బిజెపి వ్యూహం అర్థం చేసుకోవచ్చు. అన్నింటికి మించి సర్ తో లావతా లేని ఓటర్లను తొలగించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం కూడా బిజెపిదే. బీహార్‌లో చొరబాటుదారులు ఓటర్లుగా మారి శాసించే స్థాయికి వచ్చారు. ఇది బెంగాల్, బీహార్‌ల్లోనే ఎక్కువ శాతంగా ఉంది. దీనిని బిజెపి బాగా అధ్యయనం చేసింది. ఇలా దేశంలో తిష్టవేసిన చొరబాటుదారులు బీహార్‌లో, బెంగాల్లో ఉండకుండా చేసేందుకు పక్కా ప్రణాళిక రచించి సాహసోపేతంగా ఓటర్ల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. నిజానికి రాహుల్ దీనిని స్వాగతించి ఉంటే ఆయన ప్రతిష్ట పెరిగేది. కానీ అలా చేయకపోవడం వల్ల ఆయన పట్ల ప్రజల్లో కూడా వ్యతిరేకత వచ్చింది. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని ఓట్ చోరీ పేరుతో రాహుల్ చేసిన యాగీ అంతాఇంతా కాదు. పక్క ఇంట్లో దొంగ ఓట్లు ఉన్నాయని తెలిసినా ఏమీ చేయలేని ప్రజలు ఎన్నికల సంఘం వాటిని తొలగిస్తే స్వాగతించారు. అలాగే వాటి తొలగింపును వ్యతిరేకించిన రాహుల్‌ను తిరస్కరించారు. చోరీ ఓట్ల గురించి సుప్రీంలో కేసు వేశారు. తొలగించిన వారిలో ఒక్కరు కూడా తమ ఓటు పోయిందని అఫిడవిట్ దాఖలు చేసినా సమీక్షిస్తామని సుప్రీం తెలిపింది. అలా ఓట్లు పోయి-నవారితో అఫిడవిట్ వేయాలని రాహుల్‌కు సుప్రీంకోర్టు సూచించినా..ఆ పని చేయలేకపోయారు. ఎందుకంటే తొలగించిన ఓట్లలో ఉన్నవారంతా చనిపోయినవారు, లేదా బీహార్ వదిలి వెళ్లిన వారు లేదా దొంగతనంగా ఓటర్లుగా చేరిన వారని తేలిపోయింది. అందుకే రాహుల్ ఓట్ చోరీ ప్రచారం ఫలించలేదు. రాహుల్‌తో ఘట్‌బంధన్ పెట్టుకున్న తేజస్వీ యాదవ్ కూడా నిండా మునిగారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్‌ది ధృతరాష్ట్ర కౌగిలి. దానిలో ఎవరు కూడా ఇమడలేదు. వంశపారంపర్య పార్టీగా అనేక సార్లు అధికారం వెలగబెట్టింది. తమ పాలనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై మాట్లాడకుండా బిజెపిని ఎండగడుతూ పోవడం కూడా కాంగ్రెస్‌కు, దాని వెంట ఉన్న పార్టీలను దెబ్బ కొట్టింది. బాగా లోతుగా విశ్లేషిస్తే...ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రైక్స్, ఓటర్ల సవరణ వంటి కీలక అంశాలన్నింటినీ ఏదో రకంగా కాంగ్రెస్ వ్యతిరేకించడమో లేదా తిరస్కరించడమో జరిగింది. బీహార్ రెండో దశ ఎన్నికలకు ముందు ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపైనా కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఇది నిఘా వైఫల్యం అని విమర్శించింది. నిజానికి అంతకుముందే భారీ ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిని ప్రస్తుతించలేకపోయారు. ఎవరు అధికారంలో ఉన్నా నిఘా అన్నది కొనసాగుతుంది. కానీ ఇవేవీ తెలియ కుండా బురదజల్లే రాజకీయాలను రాహుల్ ముందుకు తీసుకుని వచ్చారు. ఇదికూడా ప్రజల ఆగ్రహానికి కారణమయ్యింది. అందుకే బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదా మని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారనే చెప్పాలి. ఎంతగా అంటే మళ్లీ మాట్లాడ కుండా కోలుకోలేని షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు బీహార్‌లో పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. ఎన్‌డిఎ కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శించడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ ఎన్నికల్లో తమదే విజయం అంటూ చెప్పుకున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేక పోవడం గమనార్హం. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందింది. ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం. ఇవన్నీ కూడా కాంగ్రెస్, రాహుల్ అనుసరించిన జాతి వ్యతిరేక చర్యలుగా ప్రజలు భావించారు. దేశంలో కొత్తనీరు వస్తోంది. వారంతా దేశం ఏ దిశగా పయనిస్తుందో చూస్తున్నారు. ప్రపంచ దేశాలతో పోల్చి చూస్తున్నారు. ఈ సమయంలో మోడీతో రాహుల్‌ను పోల్చుకున్నప్పుడు వారు తప్పకుండా మోడీవైపు ఉన్నారు. అలాగే లాలూ పరిపాలనా కాలాన్ని, నితీశ్ వ్యవహార శైలిని కూడా గమనిస్తూ వచ్చారు. బీహార్‌లో గత రెండు దశాబ్దాలుగా నితీశ్ కుమార్ ఏకఛత్రాధిపత్యం సాగిస్తున్నారు. ఏ కూటమి అధికారంలోకి వచ్చినా ముఖ్యమంత్రి స్థానంలో మాత్రం నితీశ్ కొనసాగుతున్నారు. 2014-2015లో ఒక ఏడాది మినహా గత 20 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి కుర్చీ నుంచి నితీశ్ తప్పుకోవడం లేదు. ఎన్నికల్లో ఏ పార్టీకి ఎక్కువ స్థానాలు వచ్చినా, ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినా నితీశ్ మాత్రం సీఎంగానే కొనసాగుతున్నారు. అయితే ఈసారి నితీశ్ పార్టీ గెలుపు కష్టమని చాలా మంది అంచనా వేశారు. వయస్సు అయిపోయిందన్నారు.. ఈసారి కష్టం అన్నారు. అయినా నితీశ్ మాత్రం ఎన్‌డిఎ ఛత్రం కింద అయితేనే విజయం సాధ్యమని నమ్ముకున్నారు. ఎన్నో కలుషిత రాజకీయాలతో నిండిన బీహార్ రాజకీయాల్లో నితీశ్ తిరుగులేని నేతగా నిలిచారు. సాధారణ కుర్మీ కుటుంబంలో జన్మించిన నితీశ్, చిన్నప్పుడు రాజకీయాలకు చాలా దూరంగా ఉన్నారు. అయితే 1970ల చివర్లో జేపీ ఉద్యమంతో ప్రజా జీవనంలోకి అడుగుపెట్టిన నితీశ్ రాజకీయ ప్రయాణం ఓ విజయగాథగా మారింది. నితీశ్ ఎదుగుదల ఒక్కరోజులో జరగలేదు. నిశ్శబ్దం, పట్టుదల, కష్టపడి పనిచేయడం.. ఇవే ఆయన్ని ముందుకు నడిపించాయి. పాత వారిని వదులుకోవడం, కొత్త కూటములు కట్టడం, మళ్లీ పాత వాటిలోకి తిరిగి పోవడం.. నితీశ్ నిర్ణయాలు ఎప్పుడూ ధైర్యంగా, ఊహించని విధంగా సాగాయి. ఎప్పుడు ఏ కూటమిలోకి వెళ్లాలి, ఏ సమయంలో ఏ కూటమి నుంచి బయటికి రావాలి అనేది నితీష్ కుమార్ బాగా అధ్యయనం చేశారని చెప్పొచ్చు. అందుకే ఎన్‌డిఎలో ఉండడం, వెళ్లిపోవడం జరిగింది. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా నితీశ్ అడుగు ముందుకే పడింది. బీహార్ వాసుల జీవితాలను కొంతమేరకు అయినా మెరుగు పరిచిన నాయకుడిగా నితీశ్ మన్ననలు అందుకున్నారు. రాష్ట్రంలో వైద్య, విద్య ప్రమాణాలను మెరుగు పరిచారని పేరు సంపాదించారు. లాలూ హయాంలో మొత్తం కుటుంబపాలన సాగింది. లాలూ లేదంటే రబ్రీ కాదంటే ఇప్పుడు తేజస్వీ వచ్చారు. కాంగ్రెస్‌లో కూడా అదే కనిపిస్తోంది. ఇవన్నీ కూడా బిజెపి బాగా అధ్యయనం చేసి ప్రచారం చేసింది. తగిన వ్యూహం పన్నింది. అందుకే గతం కన్నా మిన్నగా బిజెపి సీట్లను గెలుచుకోగలిగింది. తనకు తిరుగులేదని చాటింది. అన్నింటికి మించి బిజెపి దేశం కోసం పనిచేస్తుందని, కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించదని రుజువు చేసుకుంది. రాహుల్ ఈ ఫలితాలతో అయినా తన వ్యూహం మారిస్తే మంచిది. ఇకపోతే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిశోర్ తానే రంగంలోకి దిగి దెబ్బ తిన్నారు. ప్రశాంత్ కిశోర్‌కు వ్యూహాలే తప్ప అమలు చేసేందుకు తగిన ముఖపరిచయం లేదు. అందుకే ఎన్నికల వ్యూహం బెడిసి కొట్టింది. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు, ముఖ్యంగా రాహుల్‌కు గుణ-పాఠం కావాలి.

మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అసలు ప్రభావం చూపలేదు. ఎంఐఎం ఐదు సీట్లను గెల్చుకోవడం విశేషం. రాహుల్ గాంధీ ఓట్ చోరీ అస్సలు పనిచేయాలేదు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది. బీజేపీ నేతలు కూడా ఊహించని రీతిలో బీహార్ ఫలితాలు వెలువడుతున్నాయి. సర్వేల అంచనాలు కూడా తారుమారు అవుతూ ఫలితాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 200 మార్కు దాటి 202 నాటౌట్ దిశగా దూసుకెళ్తోంది. బీజేపీ 90 శాతం స్ట్రైక్‌రేట్‌తో దూసుకెళ్తోంది. ఎవరూ ఊహించని రీతిలో బీహారీయులు అద్భుతమైన తీర్పును ఇచ్చారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. నవంబర్ 6, 11 తేదీల్లో ఓటింగ్ జరిగింది. ఇక నవంబర్ 11న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఈ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీఏకు దాదాపుగా 140 నుంచి 160 స్థానాలు వస్తాయని అంచనాలు వేశాయి. తీరా ఎన్నికల ఫలితాలు చూపించలేదు. ఇక కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణం. హస్తం పార్టీ ఏ మాత్రం ప్రభావం చూపించలేదు. ఓట్ల లెక్కింపు ప్రారంభమై మూడు గంటలు దాటే సమయానికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 180కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఉదయం 11.30 గంటల సమయానికి ఎన్డీయే కూటమి 187 స్థానాల్లోనూ, మహాగఠ్‌బంధన్ 49 స్థానాల్లోనూ ఆధిక్యంలో ఉన్నాయి. ఎన్డీయే అద్భుత ప్రదర్శన ఆ కూటమి శ్రేణుల్లో సంతోషాన్ని నింపుతోంది. కడపటి వార్తలు అందే సమయానికి ఎన్‌డిఎ దాదాపుగా 203 సీట్లలో గెలుపొందింది. బీహార్‌లో ఈ స్థాయి విజయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముందుగానే ఊహించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే సాధించబోయే సీట్ల గురించి ముందుగానే చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 160కి పైగా సీట్లు గెలుచుకుంటుందని, మూడింట రెండు వంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. గత వారం కూడా అమిత్ షా ఇదే విషయాన్ని మరోసారి నొక్కి చెప్పారు. ఆయన చెప్పినట్టుగానే బీహార్‌లో ఎన్డీయే కూటమి దూసుకెళ్లడం విశేషం. ÷ఖహార్‌లో ఎన్డీయే కూటమిని పంచ పాడవులతో అమిత్ షా పోల్చారు. ఎన్డీయే కూటమి కింద బీజేపీ, జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ, హిందుస్తానీ అవామీ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు



జట్టు కట్టాయి. తామంతా ఐక్యంగా ఉన్నామని అమిత్ షా గత వారం ప్రకటించారు. ఇక, ఎగ్జిట్ పోల్స్ కూడా ఎన్డీయే కూటమికే మద్దతు ఇచ్చాయి. దాదాపు అన్ని సర్వేలు నితీష్ కుమార్ నేతృత్వంలోని కూటమికి స్పష్టమైన విజయాన్ని అందించాయి. బీహార్ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్, ఇతర జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికార కూటమి విజయం సాధించినందుకు ఆయన అభినందించారు. ఈ 'అద్భుతమైన ప్రజల తీర్పు'తో బీహార్ ప్రజలకు సేవ చేసే శక్తి ఎన్డీఏకు లభిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్డీఏ బీహార్‌లో అన్ని రకాల అభివృద్ధిని అందించడం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని ప్రధాని వరుస 'ఎక్స్' పోస్టుల్లో తెలిపారు. ఈ విజయాన్ని సుపరిపాలన విజయం, అభివృద్ధి విజయం, ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం, సామాజిక న్యాయం విజయంగా ఆయన అభివర్ణించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను చారిత్రక, అపూర్వ విజయంతో ఆశీర్వదించిన బీహార్ ప్రజలకు ఆయన తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. మహాఘటబంధన్ అబద్దాలను బహిర్గతం చేయడానికి అలుపెరుగకుండా కృషి చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు కూడా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బీహార్ అభివృద్ధి కోసం ఈ కూటమి నిరంతరం కృషి చేస్తుందని, తద్వారా ప్రతి యువతకు, మహిళకు శ్రేయస్సుతో కూడిన జీవితానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీహార్ అభివృద్ధికి, అక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపు తీసుకురావడానికి చురుకుగా పనిచేస్తామని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు

- మా పాలనను గమనించి ఓటేశారు
- మా బాధ్యత మరింత పెరిగింది
- విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి
- రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్ రెడ్డి సహకరించాలి
- సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా
- కేటీఆర్, హరీష్ రావు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- గెలుపొందిన నవీన్ యాదవ్‌కు సన్మానం
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్



**హైదరాబాద్, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14** :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజాసమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధానమని అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారని మరోమారు ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే బాధ్యత కేంద్రమంత్రులు, భాజపా ఎంపీలపై ఉంది. అసూయ తగ్గించుకోవాలని ప్రతిపక్ష నేతకు సూచిస్తున్నా. అధికారం పోయినా.. కేటీఆర్‌లో అహంకారం, అసూయ పోలేదు. పదవులు ఎవరికీ శాశ్వతం కావు. కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా చాలా ఏళ్లు రాజకీయాలు చేయాల్సి ఉంది. ఫేక్ న్యూస్ రాయించి.. ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దని కెటిఆర్‌కు సూచించారు. భారత రాష్ట్ర సమితి ఓడిపోతుంది.. భాజపాకు డిపాజిట్ రాదని ముందే చెప్పానని ఫలితం అలాగే వచ్చిందన్నారు. అయితే కొందరు మీడియా వారు అత్యుత్సాహంతో బిఆర్‌ఎస్ గెలవ బోతోందని ప్రచారం చేశారని, అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాకు మద్దతు ఇచ్చిన ఎంఐఎంకు ధన్యవాదాలని, అసదుద్దీన్ ఒవైసీ బ్రదర్స్‌కు కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.. ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి పొత్తులు, మద్దతు ఉంటుంది. బిహార్ ఫలితాలను ఇంకా నేను సమీక్షించలేదని, దానిపై తరవాత స్పందిస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరు, ఆయన ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదు. కేసీఆర్ గురించి ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిస్తుంది.. మార్పు చేసి చూపిస్తాం అని సీఎం రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కి, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌కు, 8 శాతం బీజేపీకి వచ్చాయన్నారు. దీని ద్వారా గత రెండేళ్ల తమ పాలనను ప్రజలు పరిశీలిస్తున్నట్లు స్పష్టమైందన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపుతో తమ బాధ్యత పెంచిందన్నారు. ప్రజల మన పనితీరును గమనించి తీర్పు ఇచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో అనేక సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అయితే తమపై బీఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వారు పోషిద్దామని ప్రతిపక్షాలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ల్ల÷ద్రా, ఈగల్ వంటివి ప్రజల కోసం తీసుకు వచ్చామన్నారు. కానీ వాటిపైనే ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్ దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఈ విష ప్రచారం ఆపాలంటూ బీఆర్‌ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి బీఆర్‌ఎస్ అడ్డుతగులుతోందన్నారు. జూబ్లీహిల్స్‌లో తమ గెలుపు రెండేళ్ల పాలనకు ప్రతిఫలమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా అర్థం చేసుకుని సహకరించా లంటూ బీఆర్‌ఎస్, బీజేపీలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఎవరి పాత్ర ఏంటో, ఎవరి బాధ్యత ఏమిటో ప్రజలు స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనుచిత భాషతో అబద్దాలను బీఆర్‌ఎస్ ప్రచారం చేసిందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌లను నియంత్రించడానికి ఈగల్ ఫోర్స్ తీసుకు వచ్చామని వివరించారు. కబ్జాలను అడ్డుకోవడానికి హైడ్రా తీసుకువచ్చామన్నారు. అయితే నగరాభివృద్ధికి బీఆర్‌ఎస్ సహకరించకపోగా అడ్డుపడుతోందన్నారు. తాము ఎన్నికలప్పుడే రాజకీయ విమర్శలు చేస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సచివాలయానికి రండంటూ ఆహ్వానించారు. కేంద్రంలో పెండింగ్ ఉన్న రాష్ట్ర అంశాలపై చర్చిద్దామంటూ కిషన్ రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్ వివరాలపై ఉన్నతాధికారులతో సమీక్షించి.. నివేదిక సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా ఆదేశించారు. మీడియా సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం, తదితరులు పాల్గొన్నారు.

## జరుగుతుండగా అనూహ్య ఘటన

### టీటీడీ మాజీ ఏవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితి

**తిరుమల, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 :** తిరుమలలో పరకామణికి సంబంధించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తితిదే మాజీ ఏవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వే ట్రాక్‌పై విగతజీవిగా పడి ఉన్నారు. పరకామణి కేసులో విదేశీ డాలర్లను దొంగతనం చేసిన రవికుమార్‌పై అప్పట్లో ఏవీఎస్వో సతీశ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరచగా అప్పట్లో రాజకీయ నాయకులు, తితిదే ఉన్నతాధికారులు, పోలీసుల ఒత్తిడితో ఆ కేసును న్యాయస్థానంలో సతీశ్ కుమార్ రాజీ చేసుకున్నారు. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈ కేసుపై సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ బృందం ప్రస్తుతం దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తు కీలక దశకు చేరుకుంటున్న సమయంలో.. కేసు రాజీ చేసుకున్న సతీశ్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. సతీశ్‌కుమార్ ప్రస్తుతం గుంతకల్లులో జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన స్వస్థలం కర్నూలు జిల్లా పత్తికొండ. హుండీ సొమ్ము లెక్కింపు సమయంలో సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ చోరీ చేస్తుండగా విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న సతీశ్ పట్టుకున్నారు. 2023 ఏప్రిల్‌లో రవిపై సతీశ్ ఫిర్యాదు చేశారు. 2023 మే 30న రవికుమార్‌పై విజిలెన్స్ అధికారులు ఛార్జ్‌షీట్ ఫైల్ చేశారు.

ఇప్పటివరకు అత్యధిక మెజార్టీ పీజేఆర్ కుమారుడు విష్ణు పేరిట(2009లో 21,741) ఉండేది. ఇక, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 2014లో 9,242, 2018లో 16,004, 2023లో 16,337 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డ్ క్రియేట్ చేశాడు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికను రాష్ట్రంలో ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరుపున స్థానికుడు నవీన్ యాదవ్ బరిలోకి దిగగా.. బీఆర్ఎస్ గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది.



బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు. ఇకపోతే నవీన్ యాదవ్ 2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి తెదేపా అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2014లో ఎంఐఎం తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం పోటీ చేసి 41,656 ఓట్లు(25.19శాతం) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2015లో ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ పోటీచేసి ఓడిపోయారు. 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# నేడు బీహార్.. రేపు బెంగాల్

- బీహార్‌లో సొంతంగా 92 స్థానాల్లో గెలుపు
- జూబ్లీహిల్స్‌లో గెలిచింది ఎఐఎం మాత్రమే
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి బండి



**హైదరాబాద్, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 :** నేడు బిహార్‌లో విజయం సాధించామని.. రేపు పశ్చిమ బెంగాల్‌లో సైతం బీజేపీ విజయం సాధిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడారు. బిహార్‌లో స్వతహాగా బీజేపీ 92 స్థానాల్లో గెలిచిందన్నారు. ఇక బిహార్‌లో కాంగ్రెస్ ఉప ప్రాంతీయ పార్టీగా మారిందని చెప్పారు. రాహుల్ గాంధీ పని అయిపోయిందని.. ఇక ఆయన పబ్జీ ఆడుకోవాలంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో గెలిచింది ఎంఐఎం అభ్యర్థి అని చెప్పారు. తెలంగాణలో హిందూ సమాజం ఒక్కటి కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేత ఎవరు అంటూ సందేహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రధాన ప్రతిపక్ష నేత ఎలా అవుతారంటూ కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ రాకపోయినా వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఖచ్చితంగా గెలుస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. ఎన్డీయేకు బిహార్ ప్రజలు పట్టం కట్టారని టీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే పరిమితం అయ్యిందని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎంఐఎం మద్దతుతోనే కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిందన్నారు. హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి బీజేపీ రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావంచన పాలనపై పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ఓట్లు చోరీ చేస్తుందని మండిపడ్డారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలంటూ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి

# 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

శాఖల వారీగా పాల పాలసీపై పీపీ ఏర్పాట్లు, పాలసీ రూపకల్పనపై రేవంత్ సమీక్ష

**హైదరాబాద్, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 :** డిసెంబర్ 8,9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించబోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ సమ్మిట్ గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని పలు అంశాల మీద చర్చించారు. సమీక్షలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహిం చుకుంటున్నాం. డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం వైభవంగా నిర్వహించాలి. డిసెంబర్ 9 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకోబోతున్నాం. తెలంగాణ భవిష్యత్‌కు రోడ్ మ్యాప్ రూపొందించుకో బోతున్నాం. పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుంది. పాలసీ డాక్యుమెంట్‌తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుంది. శాఖల వారీగా పాలసీలకు సంబంధించి సమ్మిట్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్



ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ నెలాఖరులోగా శాఖల వారీగా పాలసీ డాక్యుమెంట్ సిద్ధం చేయాలి. ఈ గ్లోబల్ సమ్మిట్ కు వివిధ దేశాల ప్రతినిధులను ఆహ్వానించండి. వివిధ దేశాల ప్రతినిధులు వస్తున్న నేపథ్యంలో సెక్యూరిటీ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# ఎంఐఎం మద్దతుతోనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం



కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 :** ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రత్యేక పరిస్థితులలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరిగాయని.. తమ పార్టీ అక్కడ బలహీనంగా ఉందని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. జూబ్లీహిల్స్‌లో తాము ఎప్పుడూ ఒక కార్పొరేటర్ కూడా గెలవలేదని... స్వాతంత్ర్యం వచ్చినప్పుడు నుంచి ఎప్పుడు గెలవలేదని అన్నారు. తాము ఉన్నంతలో ప్రయత్నం చేశామని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో ఓటమిని విశ్లేషించుకుంటామని అన్నారు. ఓల్డ్ సిటీలో కూడా ఏ పార్టీ గెలవదన్నారు. ప్రజా తీర్పును తాము శిరసా వహిస్తామన్నారు. ఎంఐఎం సహకరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేశాడని అనుకూలంగా ఆయనకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండు పార్టీలు కూడా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాయని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదని... దీనిపై తాము ఫిర్యాదు చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలపై దృష్టిపెట్టాంమని.. జీహెచ్ఎంసీ మేయర్ పదవి గెలుచుకోవడమే తమ లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఫలించిన సీఎం వ్యూహం

## జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్‌లో ఉత్సాహం

## వరుసగా రెండుసీట్లు గెలుచుకున్న ఘనత

## కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌తో నగరంలో ఖాతా

**హైదరాబాద్,యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహం ఫలించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దిశగా వేసిన ప్రణాళికలు ఫలించాయి. అయితే ఈ ఎన్నికలకు సంబంధించి చివరి వారం వరకు కాంగ్రెస్ నేతల్లో నమ్మకం కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో రంగంలోకి దిగిన ముఖ్యమంత్రి రేవంత్ చివరి వరకు సూచనలు చేస్తూ ఏం చేయాలో దిశానిర్దేశం చేయడంతో పాటు.. స్వయంగా ప్రచారం చేయడం హస్తం నేతల్లో జోష్‌ను నింపింది. పోల్ మేనేజ్‌మెంట్‌పై బూత్ ఏజెంట్లకు, బూత్ ఇంచార్జీలకు సీఎం సందేశం ఇచ్చారు. అధికారం చేపట్టిన తరవాత సీఎం రేవంత్‌కు ఇది రెండో విజయమని చెప్పాలి. తొలుత కంటోన్మెంట్ దక్కించుకున్న కాంగ్రెస్ ఇప్పుడు జూబ్లీహిల్స్ కైవసం చేసుకుంది. దీంతో జంటనగరాల్లో కాంగ్రెస్ ఖాతాలో రెండు సీట్లు వచ్చాయి. ప్రధానంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించి పోల్‌మేనేజ్‌మెంట్‌లో టాప్ లేపారు. మొత్తానికి తనపై ఇన్ని రోజులుగా వస్తున్న విమర్శలకు రేవంత్ గెలుపుతో సమాధానం చెప్పారు. జూబ్లీహిల్స్ గెలుపుతో ముఖ్యమంత్రి మరింత సమర్థ నేతగా నిలవనున్నారు. ఇకపై సీఎం రేవంత్ గేరు మార్చి స్పీడ్ పెంచనున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో మొదట పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కనపబరచగా.. ఆ తరువాత ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మెజార్టీతో దూసుకెళ్లారు. రౌండ్ రౌండ్‌కు కాంగ్రెస్ లీడ్ పెరుగుతూ వస్తోంది. మొదటి రౌండ్ – 47, రౌండవ రౌండ్‌లో 2995, మూడవ రౌండ్‌లో 2843, నాల్గవ రౌండ్‌లో 3547 ఓట్లు ఇలా ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యంలో ఉన్నారు. చివరకు ఏడో రౌండ్ ముగిసిన తర్వాత 19 వేలకు ఓట్లకు పైగా స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంది.ఇక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దాదాపు ఖాయమవడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. టపాసులు పేలుస్తూ, డ్యాన్స్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ క్లబ్ నుంచి ఉప ఎన్నికల ఫలితాలను మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట్ స్వామి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్‌లు, ఇతర ముఖ్య నేతలు సమీక్షించారు. ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ వస్తుండడంతో మంత్రులు , ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేసారు. అయితే.. ఈ ఎన్నికకు సంబంధించి మంత్రులకు పలు డివిజన్ బాధ్యతలను సీఎం రేవంత్ అప్పగించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రహమత్ నగర్‌లో పూర్తి మెజార్టీ తెచ్చిపెట్టారు. రహమత్ నగర్ లో పొంగులేటి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకుని గ్రౌండ్ ఖాళీ చేశారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరిలకు వెంగల్‌రావు నగగర్ బాధ్యతలు అప్పగించారు. ఇందులోనూ కాంగ్రెస్‌కి అత్యధిక ఓట్లు సాధించాయి. కమ్మ సామాజిక వర్గం ఏకతాటి మీదకు తేవడంలో తుమ్మల కీలక పాత్ర పోషించారు. షేక్‌పేటలో మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి అంతంత పెర్ఫార్మెన్స్ చూపించారు. మంత్రి దామోదర రాజనర్సింహా ఎర్రగడ్డలో మెజార్టీ చూపారు.యూసఫ్‌గూడలో మంత్రి ఉత్తమ్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ లీడ్ చేశారు. ఎర్రగడ్డలో మైనార్టీల మత పెద్దలులతో మీటింగులు.. అపార్ట్ మెంట్ వాసుల మీటింగులు కొనసాగాయి.

# రౌడీయిజంతో ఉప ఎన్నిక

అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది.. ఓటమితో సునీత ఆరోపణ



**హైదరాబాద్, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 :** జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. 24, 658 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతయింది. ఏడాది జూన్ 8వ తేదీన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపీనాథ్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ నియోజకవర్గం ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో నవంబర్ 11వ తేదీన ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ ఘన విజయం సాధించారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేలో సైతం కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలు ఉన్నాయని వెల్లడించిన విషయం విదితమే. దీంతో ఓటమి చెందిన సునీత అధికార కాంగ్రెస్ తీరును తప్పుపట్టారు.

# ఫోరెన్సిక్ విభాగంలో 60 పోస్టులు


నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 :** తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలో 60 పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయింది. సైంటిఫిక్ ఆఫీసర్స్, సైంటిఫిక్ అసిస్టెంట్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ అసిస్టెంట్స్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. ఈనెల 27 నుంచి డిసెంబరు 15 వరకు దరఖాస్తులు స్వీకరించ నున్నారు. నోటిఫికేషన్ పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌లో చూడాలని అధికారులు తెలిపారు.

గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సును భారతదేశ ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. భాగస్వామ్య సదస్సుకు కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సదస్సులో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సీఎస్ విజయానంద్, సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మెమానీ, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా కరణ్ అదానీ, యూసఫ్ అలీ, బాబా కల్యాణి తదితర దిగ్గజ పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సదస్సులో దేశ, విదేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ఆధునికంగా మారుతోందని అదానీ పోర్ట్స్, సెజ్ ఎండీ కరణ్ అదానీ ఉద్ఘాటించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో కరణ్ అదానీ పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని తెలిపారు. దీనికి మార్గదర్శిగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఏపీలో డేటా సెంటర్లు, ఓడరేవులు, సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లో అదానీ ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని స్పష్టం చేశారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలను కూడా అదానీ సంస్థ కల్పించిందని నొక్కిచెప్పారు. ఏపీ వృద్ధిలో అదానీ సంస్థ కూడా భాగస్వామి అవుతోందని చెప్పుకొచ్చారు. నైపుణ్యం ఉన్న యువత, మానవ వనరులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఏపీని మంత్రి నారా లోకేష్ తీర్చిదిద్దుతున్నారని కరణ్ అదానీ ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఏపీకి



అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు వస్తున్నాయని జీఎంఆర్ సంస్థ చైర్మన్ గ్రంధి మల్లిఖార్జునరావు వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో మల్లిఖార్జునరావు పాల్గొని ప్రసంగించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఏరో స్పేస్ ఎకోసిస్టంను ఆంధ్రప్రదేశ్‌లో సిద్ధం చేస్తున్నామని వివరించారు. మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ కేంద్రం కూడా భోగాపురం ఎయిర్ పోర్టుకు వస్తోందని వెల్లడించారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు ఏపీలో ఇప్పుడు సాకారం అవుతున్నాయని మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డేటా యుగం నడుస్తోందని భారత్ ఫోర్జ్ జాయింట్ ఎండీ అమిత్ కల్యాణి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ కూడా ఈ రంగాల్లో ముందడుగు వేస్తోందని తెలిపారు. ఏపీ వృద్ధిలో భారత్ ఫోర్జ్ కూడా భాగస్వామి అవుతోందని వివరించారు. నౌకా నిర్మాణం, పర్యాటక, తదితర రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని భారత్ ఫోర్జ్ నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇప్పటికే డిఫెన్స్ ఉత్పత్తుల తయారీలో ఏపీతో కలిసి పనిచేస్తున్నామని వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాలు కల్పించే అంశంలోనూ భారత్ ఫోర్జ్ సంస్థ భాగస్వామి అయ్యిందని అమిత్ కల్యాణి పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకెళ్తోందని భారత్ బయోటెక్ ఎండీ, సీఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె.ఎల్లా ఉద్ఘాటించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సుచిత్రా కె.ఎల్లా పాల్గొని ప్రసంగించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో స్వయం ప్రతిపత్తి సాధించేలా దేశం ముందడుగు వేస్తోందని తెలిపారు. భాగస్వామ్యం, ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తులతోనే ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతం అవుతోందని చెప్పుకొచ్చారు. కోవిడ్ లాంటి విపత్తు వచ్చినప్పుడు ప్రపంచానికి వాక్సిన్ అందించగలిగిన దేశంగా భారత్ అవతరించిందని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు జీనోమ్ వ్యాలీ లాంటి ఎకోసిస్టమ్‌ను తయారు చేశారని ఉద్ఘాటించారు. అదే జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్ కోవిడ్‌కు వ్యాక్సిన్ తయారు చేసి అందించిందని సుచిత్రా కె.ఎల్లా పేర్కొన్నారు.



కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు. గవర్నెన్స్, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుందని పేర్కొన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుందని.. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది అని అన్నారు. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదమని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు.

# గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం



**విశాఖపట్నం, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 :** గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం నిలుస్తోందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఉద్ఘాటించారు. స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందిందని అభివర్ణించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతోందని వివరించారు. 2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుందని చెప్పుకొచ్చారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడేనని... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైనదేనని గోయల్ వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో పీయూష్ గోయల్ పాల్గొని ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదని.. యావత్ భారతదేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారని ప్రశంసించారు. టెక్నాలజీ ద్వారా ఈ సుసంపన్నతను సాధిస్తామని పేర్కొన్నారు. టెక్నాలజీ డెమొక్రటైజేషన్ అనే విధానాన్ని పాటిస్తూ అందరికీ దానిని చేరువ చేస్తున్నామని వివరించారు. భారత్ తెచ్చిన డిజిటల్ పేమెంట్ విధానం ఇప్పుడు చాలా దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నా మని పీయూష్ గోయల్ వెల్లడించారు. 104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతికతను ప్రజలకు దగ్గర చేస్తున్నామని నొక్కిచెప్పారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నామని వివరించారు. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. వసుదైక కుటుంబం అనే భారతీయ భావనను కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి నిరూపించామని ఉద్ఘాటించారు. స్వేచ్ఛా వాణిజ్యం కోసం వివిధ దేశాలతో ఒప్పందాలు చేసుకుని దానికి అనుగుణంగా వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తున్నామని పీయూష్ గోయల్ వివరించారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా, జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ ఆర్థిక అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా భిన్నమైన పరిస్థితులు ఉన్నా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెద్దఎత్తున భారత్ ఆకర్షిస్తూనే ఉందని వివరించారు. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. సీఐఐ సదస్సులతో సరికొత్త పెట్టుబడులు, ఆలోచనలు, ఆవిష్కరణలు రావటం అభినందనీయమని అన్నారు. వాణిజ్య ప్రదర్శనలకు, ఎగ్జిబిషన్లు, సదస్సులకు వీలుగా ఢిల్లీలో భారత్ మండపం ఉన్నట్లే ఆంధ్రా మండపం నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు.

# పెట్టుబడులకు రిలయన్స్ అంగీకారం

## డేటాసెంటర్, సోలార్ పవర్, ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు

## చంద్రబాబు సమక్షంలో రిలయన్స్ అంగీకారం

విశాఖపట్టణం, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 : రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ సంస్థ అంగీకారం తెలిపింది. ఏఐ డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తామని ఆ సంస్థ ప్రకటించింది. సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు (వరుస సమావేశాలు నిర్వహించారు. రిలయన్స్ ఇండస్ట్రీ సంస్థ ఈడీ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌత్ ఇండియా మెంటార్ మాధవరావుతో సీఎం భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. ఏపీపై నమ్మకం ఉంచి.. భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టిన ముఖేష్ అంబానీకి సీఎం ధన్యవాదాలు తెలిపారు. 1 ఉబి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు కూడా రిలయన్స్ ముందుకు వచ్చింది. ప్రపంచంలో అత్యంత అధునాతనమైన ప్రాసెసర్‌లను హోస్ట్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ గిగావాట్ స్థాయి డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో పని చేసేలా ఏఐ-డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. జామ్ నగర్, ఏపీలోని రెండు ఏఐ డేటా సెంటర్లతో ఆసియాలోనే అత్యంత బలమైన ఎఐ మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌లలో రిలయన్స్ డేటా సెంటర్ ఒకటిగా రూపుదిద్దుకోనుంది. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న ఈ డేటా సెంటర్ కోసం సౌర విద్యుత్ ప్రాజెక్టును కూడా రిలయన్స్ ఏర్పాటు చేయనుంది. కర్నూలులో 170 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యంతో నిర్మించడానికి ఆ సంస్థ ముందుకు వచ్చింది.



రిలయన్స్ పెడుతున్న ఈ భారీ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

# ఉగ్రవాదులకు గట్టి హెచ్చరిక



## ఢిల్లీ బాంబర్ ఉమర్ ఇల్లు పేల్చివేత

**శ్రీనగర్, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 :** ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడుకు కారణమైన ముష్కరుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా బలగాలు పేల్చి వేశాయి. దేశద్రోహానికి పాల్పడ్డ ఈ దుండగుడి ఇంటిని పేల్చేయడం ద్వారా గట్టి సమాధానం ఇవ్వాలని, గట్టి సందేశం ఇవ్వాలని నిర్ణయించారు. ఢిల్లీ పేలుడు ఘటన దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎర్రకోట వద్ద పేలుడు చోటుచేసుకున్న కారును నడిపిన ప్రధాన నిందితుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా దళాలు పేల్చివేశాయి. జమ్మూకశ్మీర్ పుల్వామాలోని అతడి ఇంటి వద్ద గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ కూల్చివేత ప్రక్రియను చేపట్టినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ పేలుడుపై కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఉమర్ ఇంటిని ధ్వంసం చేసినట్లు తెలిపాయి. సోమవారం ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. హ్యుందాయ్ ఐ20 కారు కారణంగానే ఈ పేలుడు జరిగిందని అధికారులు గుర్తించారు. పలు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా దీన్ని డాక్టర్ ఉమర్ నబీ నడిపినట్లు కనుగొన్నారు. కారులో దొరికిన ఆనవాళ్లను అతడి కుటుంబసభ్యుల డీఎన్ఏతో పరీక్షించగా.. కారు నడిపింది ఉమరే అని తేల్చారు. ఈ పేలుడులో అతడు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు నిర్ధరించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేదిస్తున్న క్రమంలో ఈ పేలుడు ఘటన చోటుచేసుకుంది. నిందితుడు ఉమర్‌కు ఈ మాడ్యూల్‌తో సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్ వెనుక ఎవరున్నారనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# బీఆర్ఎస్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

## అభివృద్ధి కోసమే జనం కాంగ్రెస్‌ను గెలిపించారు

## మంత్రి సీతక్క వ్యాఖ్య



**హైదరాబాద్, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 :** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఎవరేమి చేశారో జూబ్లీహిల్స్ ప్రజలకు తెలుసన్నారు. 10 ఏళ్లు ఏమి చేయలేని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసినా కూడా ప్రజలు విశ్వసించ లేదని అన్నారు. కాంగ్రెస్ అభివృద్ధి పనులే గెలుపునకు కారణమన్నారు. మంత్రివర్గం, కార్యకర్తలు ప్రజలతో ఉన్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి పక్కా లోకల్ బీసీ బిడ్డ అని.. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సెంటిమెంట్‌ను రగిలించినా కూడా ప్రజలు విశ్వసించలేదని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి, పిల్లలను ముందు పెట్టినా కూడా ప్రజలు విశ్వసించలేదన్నారు. గతంలో పీజేఆర్ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని చెప్పుకొచ్చారు. కేటీఆర్ బుల్డోజింగ్ అని ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదన్నారు. తాము ఎవరిని బుల్డోజ్ చేయలేదని స్పష్టం చేశారు. నగరం మునిగిపోకుండా ఉండేందుకు ప్రజల ప్రయోజనాల దృష్టిలో హైడ్రాను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నవీన్ యాదవ్‌కు ప్రజలు అవకాశం ఇచ్చారని తెలిపారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. డ్రగ్స్ క్లబ్స్ పబ్స్‌ను కేటీఆర్ తెచ్చారని ఆరోపించారు. వాటికి ముగింపు పలకాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారని అన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు. తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపించాయని అన్నారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తమ గెలుపు మంత్రాలుగా పనిచేశాయన్నారు. సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు ఈ విజయం ఫలితమన్నారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మంత్రి సీతక్క వ్యాఖ్యలు చేశారు.

# మా విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇవ్వండి



విశాఖపట్నం, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 : ఆంధ్రప్రదేశ్ యువత కోసం పర్యావరణ, ఆరోగ్య సంరక్షణ, సస్టెయినబుల్ టూరిజం రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. ఈ మేరకు ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ హిలారీ సాకి, జేమ్స్ కుక్ యూనివర్సిటీ ప్రతినిధులతో నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్రస్తుతం జేమ్స్ కుక్ యూనివర్సిటీ సింగపూర్ క్యాంపస్ ఆగ్నేసియా భారతీయ విద్యార్థులకు సేవలందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో 1057 కి.మీ.ల సువిశాల సముద్రతీరం ఉంది. ఫిషింగ్, ఆక్వాకల్చర్, తీరప్రాంత పర్యావరణ వ్యవస్థ నిర్వహణపై మారిటైమ్, తీర ప్రాంత పరిశోధనలకు ఏపీ వర్సిటీలతో కలసి పనిచేయండి. గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో ట్రోపికల్ వ్యాధులు, ఆరోగ్య సంరక్షణ, పాండమిక్ ప్రిపేర్డ్ నెస్‌పై ఏపీ వర్సిటీలతో కలసి ఉమ్మడి పరిశోధనలు చేపట్టండి. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా టెక్నాలజీ, పాలసీ రిసెర్చికి సహకారం అందించండి. వ్యవసాయ, పట్టణ నీటి అవసరాలకు జలవనరుల నిర్వహణలో నైపుణ్యం కోసం ఏపీతో కలిసి ట్రోపికల్ వాటర్ రిసెర్చ్ గ్రూప్ ఏర్పాటు చేయాలి' అని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఇకపోతే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఏపీ పెవిలియన్‌ను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. పెవిలియన్ మొత్తం కలియ తిరిగి అందులో ఏర్పాటు చేసిన వివిధ సాఫ్ట్ వేర్, ఏఐ ఇంటిగ్రేటెడ్ అప్లికేషన్స్‌ను పరిశీలించారు. నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి లోకేశ్ వెంట కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు ఉన్నారు.

నర్వీస్ అథారిటీ సెక్రెటరీ జడ్జి పర్వీన్ కౌసర్ హాజరై పిల్లల హక్కులు, విద్య ప్రాముఖ్యత బాలల భవిష్యత్తు నిర్మాణంలో నమాజం బాధ్యతలపై విలువైన సూచనలు ఇచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి కే. నరసింహారావు నమాజంలో పిల్లల సంరక్షణ ఇది చాలా సున్నితమైన విషయమని దీనిని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా తీసుకొని పిల్లల సంరక్షణకు అందరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. సి.డబ్ల్యూ.సి చైర్మన్ బి.ఆర్. రమణ రావు మాట్లాడుతు పిల్లల రక్షణ, చట్టాల, ప్రభుత్వ సేవలు, వాటి ఉపయోగం గురించి చెప్పారు. సిడిపిఓలు సుబ్బలక్ష్మి, శ్రీవాణి పిల్లల చదువు, సంరక్షణ, ప్రస్తుత కాలంలో పిల్లలు ఎదుర్కొంటున్న నమస్యలు వాటి పరిష్కారాలపై సూచనలు అందించారు. జిల్లా వైద్యాధికారి నుండి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అర్పిత పిల్లల ఆరోగ్యం, పోషణ, సంరక్షణ, అలాగే బాలలపై జరుగుతున్న నేరాలను నిరోధించడానికి అమలులో ఉన్న చట్టాల గురించి వివరించారు. అసిస్టెంట్ కమిషనర్ లేబర్ అరుణ పిల్లల చదువు వారి శ్రద్ధ వారి ఆలోచన అనేది చాలా



ముఖ్యమని పాఠశాల పిల్లలు చాలా మంచిగా ఉన్నారని మీరందరూ మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని చెప్పారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికుమార్ మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా జిల్లాలో పిల్లల కోసం వున్న సేవలు, వారి సంరక్షణ చట్టాలు శిక్షలు, ఈరోజు బాల్యంలో పిల్లల సమస్యలు వాటి పరిష్కారాలు అంశాలపై పూర్తిగా పిల్లలకి పూర్తి అవగాహన కల్పించడం జరిగింది బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ పర్వీన్ కౌసర్ గౌరవ అతిథుల చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జె జె బి మెంబర్ మోహన్ రావు, శ్రీజ, పారిజాత, జిల్లా బాలల పరిరక్షణ రవికుమార్, షీ టీమ్ ఎస్ఐ సఖి ని, సఖి సెంటర్ అడ్మిన్ హేమలత, హబ్ కోఆర్డినేటర్ చైతన్య, భరోసా సెంట్రీ ఇన్చార్జ్ డి.సి.పి.యు, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి సెంటర్ సిబ్బంది, ప్రజా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జగిత్యాల, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 : ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం రోజున మెట్ పల్లి మండలంలోని ఆత్మ నగర్, ఆత్మకూరు, జగ్గసాగర్, మరియు ఇబ్రహీంపట్నం మండలం లోని అమ్మక పేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనతరం అయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని తేమశాతం 17% వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 24/48 గంటల లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. టార్పాలిన్, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉండాలని నిర్వాహకులకు సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా వాహనాల నుండి అన్ లోడింగ్ అయ్యేలా చూడాలని, హమాలీల సమస్య లేకుండా తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. గ్రేడ్ ‘ ఏ ‘ రకానికి 2389/- రూ. సాధారణ రకానికి 2369/- రూ. సన్నరకం ధాన్యానికి క్వింట కు 500/- రూ. బోనస్ ప్రభుత్వం అందిస్తుందని రైతులకు తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శించి సెంటర్ నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు జరుగకుండా కొనుగోలులు సజావుగా జరిగే విదంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన వెంటనే నిర్వాహకులకు రైతు వివరాలు అందించాలని తెలిపారు. ఈ పర్యటనలో మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డి ఆర్ డి ఓ రఘువరన్, ఎమ్మార్వోలు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే వరదలు, నీటి ముంపు నుంచి రక్షణ

## అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

రాజన్న సిరిసిల్ల, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 : అవగాహనతోనే వరదలు, నీటి ముంపు నుంచి రక్షణ పొందవచ్చని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు. కమ్యూనిటీ అవేర్ నెస్ లో భాగంగా భారత ప్రభుత్వం, హోమ్ శాఖ ఆదేశాల మేరకు ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్, సిరిసిల్ల అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని మానేరు తీరంలో మాక్ డ్రిల్ నిర్వహించగా, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విహారయాత్ర లకు వెళ్లే పర్యాటకులు, సరదాగా నదీ తీరాల్లో విహరించే వారు, ఈత రాని వారు నీళ్ళల్లో మునిగి పోయినప్పుడు డ్రిల్ చూపించిన విధంగా చేస్తే ప్రాణాలు ఎలా కాపాడుకోవచ్చో వివరించారు. వరదలు సంభవించినప్పుడు, ఆకస్మాతుగా నీరు పట్టణాలు, గ్రామాల్లోకి వచ్చినప్పుడు అందుబాటులో ఉన్న ఖాళీ బాటిల్స్, క్యాన్స్, థెర్మాకోల్ షీట్స్, ప్లాస్టిక్ బిందెలు ఎండిన కొబ్బరి బొండాలు మొదలగునవి ఉపయోగించి నీటిలో తెలియాడే పద్దతులు తెలియజేశారు. నీటిలో మునిగి పోతున్న వ్యక్తి ని ఎలా లాక్కు రావాలి అని వివిధ పద్దతులలో చూపించారు. బయటకు తీసుకు వచ్చిన వ్యక్తికి సీ పీ ఆర్, కృత్రిమ శ్వాస ఎలా కల్పించాలి, నీరు ఎలా బయటికి రప్పించాలో ప్రాక్టికల్ గా చూపించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఆపద నమయంలో ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. అవగాహన పొందిన వారు తమ కుటుంబ సభ్యులు, నమీప ప్రజలకు వివరించాలని పిలుపుఇచ్చారు. చాలా చక్కగా మాక్ డ్రిల్ చేసిన ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్, సిరిసిల్ల అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ గౌతం, జిల్లా అగ్ని మాపకశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డీపీఓ అఫ్జల్ బేగం, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, అధికారులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట లో అంగన్వాడీ కేంద్రం ప్రారంభించిన

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

గంభీరావుపేట, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 : గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. గంభీరావుపేటలో రూ. 14 లక్షల నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. అంగన్వాడీల్లో చదివే విద్యార్థులకు కుట్టించిన యూనిఫాంలను, పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి చిన్నారికి సమీప అంగన్వాడీ కేంద్రాల్లో చదవాలని, కేంద్రాల్లో అందించే కోడి గుడ్లు, బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని వారికి తినిపించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు ఆటల్లో, చదువులో రాణిస్తారని వివరించారు. పిల్లలు బడి బయట ఉండవద్దని, రోజూ అంగన్వాడీ కేంద్రాలకు రావాలని, చేతులు శుభ్రం చేసుకోవాలని, తినాలని, ఆడుకోవాలని సూచించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి, అంగన్వాడీలో మూడు నెలలపాటు పోషకాహారం ఇవ్వాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు మునగ ఆకు, నువ్వులు, ఇతర కూరగాయలు, కోడి గుడ్లు, పాలు ఆహారంలో భాగం చేసుకుంటే మందులు అవసరం ఉండదని స్పష్టం చేశారు. ప్రతి ఇంట్లో మహిళలు పోషకాహారం తీసుకోవాలని, వారు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా బాగుంటుందని తెలిపారు. అనతరం గంభీరావుపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిల్వలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రైస్ మిల్లులకు తరలించారో అధికారులతో ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

సూర్యాపేట, యదార్థవాది విలేకరి, నవంబర్ 14 : జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్ యందు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ



ప్రజల నమ్మకానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం పథకాలతో ముందుకు సాగుతుంది అని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడంతో ప్రజల సుఖసంతోషాలతో ఉన్నారని, ఎన్నికల సమయంలో కేటీఆర్ హైడ్రాను బూచీగా చూపి పేరుతో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారని, అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని, బీజేపీ, బీఆర్ఎస్ మాటలను ప్రజలు పట్టించుకోలేదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడానికి జూబ్లీహిల్స్ ఎన్నిక శుభసూచకమని ఈ సందర్భంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మండల,పట్టణ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యు-వకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



## సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్.

సూర్యాపేట, యదార్థవాది విలేకరి, నవంబర్ 14 : జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన 43 రోడ్డు బ్లాగ్ స్పాట్స్ సంబంధించి 43 గ్రామీణ రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో భాగంగా సూర్యాపేట సబ్ డివిజన్ పరిధిలో గుర్తించిన 18 బ్లాక్ స్పాట్స్ నందు ఒక్కొక్క బ్లాక్ స్పాట్ కు ఒక్కో కమిటీ చొప్పున 18 గ్రామీణ రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ఈరోజు సూర్యాపేట పట్టణంలో తిరుమల గ్రాండ్ రెస్టారెంట్ నందు బాంకెట్ హాల్ నందు రోడ్డు భద్రతా కమిటీలతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నర్సింహా ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో 18 రోడ్డు ప్రమాద బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం జరిగినది. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీలు కృషి చేయాలని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రణాళిక మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ రోడ్డు సేఫ్టీ కమిటీల నందు పోలీసు, రిటైర్డ్ టీచర్స్, గ్రామస్థాయి పెద్దలు, వ్యాపార ప్రతినిధులు, మహిళా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు ఉంటారని తెలిపారు. ఇదే కార్యక్రమం నందు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సూర్యాపేట డాక్టర్స్ పాల్గొని ప్రమాదం జరిగిన సమయంలో ప్రాణాలు కాపాడడానికి సి.పి.ఆర్ చాలా విలువైనదని, సిపిఆర్ పద్ధతిపై అందరికీ అవగాహన కలిగి ఉండాలని సిపిఆర్ చేసే విధానాన్ని రోడ్డు భద్రతా కమిటీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, రూరల్ ఎస్ఐ బాలు నాయక్, మద్దిరాల ఎస్ఐ వీరన్న, అర్వపల్లి ఎస్ఐ సైదులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సూర్యాపేట సూర్యాపేట డాక్టర్లు, రోడ్డు భద్రత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు

## గ్రంథాలయాలు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు



మెదక్, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 : శుక్రవారం మెదక్ గ్రంథాలయంలో 58 వ గ్రంథాలయాల వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ రఘునాథరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ తను 5 లక్షల విలువగల పుస్తకాలు అందించడానికి సిద్ధంగా ఉన్నానని, దీనికి ప్రణాళిక చేయాలని గ్రంథాలయ కార్యదర్శికి సూచించారు. మెదక్ గ్రంథాలయాన్ని రాష్ట్రంలో ఆదర్శ గ్రంథాలయంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాల విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయాలు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ గ్రంథాలయంలో చాలామంది విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచినందుకు వారికి అభినందనలు తెలుపుతున్న అన్నారు. విద్యార్థులు తమ చదువుల్లో, పోటీ పరీక్షల్లో మాత్రమేకాదు, వ్యక్తిత్వ వికాసంలో కూడా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా గ్రంథాలయాల చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ ..పుస్తకాలు, నూతన విషయాలు,వివిధ సమాచార వనరులు, ప్రయోగనలపై అవగాహన పెంచడానికి గ్రంథాలయాలు కీలక మాధ్యమంగా నిలుస్తున్నాయన్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు నాలెడ్జ్ హబ్‌గా పనిచేస్తాయనీ,అన్ని వయస్సుల వారికి పుస్తకాలు, పత్రికలు, నిఘంటువులు, ఉపయోగపడుతాయన్నారు. పరిశోధనలకు, ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు అవసరమైన వనరులను స్థానికంగా అందిస్తున్నాయన్నారు. డిజిటల్ లైబ్రరీల ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆన్‌లైన్ సమాచారాన్ని సురక్షితంగా పొందగలుగుతారనీ, చదవడం, అభ్యాసం, సమాచారాన్ని పొందడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధి సుసాధ్యం అవుతుందనీ పాఠకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, పాఠకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి



జగిత్యాల, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 : కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో జిల్లా ఉద్యాన శాఖ మరియు సిరికొండ సహకార శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని దీనికి గాను ప్రభుత్వం పెద్దఎత్తున సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సాహకాలు ఇస్తుందని ఒక ఆయిల్ పామ్ మొక్క ఖరీదు 213 రూపాయలు ఉంటుందని సబ్సిడీ పోను రైతులు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఆయిల్ పామ్ పెట్టిన రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 4200 /- చొప్పున 4 సంవత్సరాల వరకు సబ్సిడీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని అన్నారు. ఈ పంటకి చీడపీడల సమస్య చాలా తక్కువ అని వడగండ్ల వాన కి ఎటువంటి నష్టం ఉండదని, కోతుల సమస్య కూడా ఈ పంటకు ఉండదని, ఆయిల్ పామ్ లో అంతర పంటలైన కోకో, వక్క వంటి పంటలు పెట్టుకోవడం వలన ఒకే భూమిలో అధిక ఆదాయం పొందవచ్చని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు. సంప్రదాయ పంటల సాగుకు బదులుగా ఆయిల్ పామ్ సాగు చేపట్టి అధిక లాభాలు పొందవలసిందిగా కోరుతూ, రైతులు ఉద్యాన శాఖ కి వెంటనే దరఖాస్తులు చేసుకోవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్, తహసీల్దార్ వినోద్, లోహియా మేనేజర్ విజయ్ భరత్ , సీనియర్ ఇన్స్పెక్టర్ నిజామోద్దీన్, అన్వేష్ , దేవేందర్, పాక్స్ సీఈఓ.రాంప్రసాద్, పాక్స్ వైస్ చైర్మన్ నరేష్,రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 : "నీల్ బత్తె సన్నాట" అనే హిందీ సినిమాను చిన్నారులు ఆదర్శంగా తీసుకొని లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపు నిచ్చారు. ఈ సినిమాలో ముఖ్య ఉద్దేశం ఏంటంటే అందులో తల్లి పాత్రలో ఒక పనిమనిషి ఉంటుందని ఆమె కష్టపడుతూ తన కూతుర్ని ఐఏఎస్ వరకు చదివిస్తుందన్నారు. సహజంగా డాక్టర్ కూతురు డాక్టరు ఇంజనీరు కూతురు ఇంజనీరుగా అవుతుంటారని పనిమనిషి కూతురు ఐఏఎస్ వరకు చదివించడం అద్భుతమనీ, లక్ష్య సాధనకు ఈ సినిమా ప్రేరణగా నిలుస్తుందన్నారు. శుక్రవారం కరీంనగర్ ఫిలిం భవన్ లో ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగే చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "నీల్ బత్తె సన్నాట" అనే హిందీ సినిమాను కేజీబీవీ తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రదర్శిస్తున్నామని దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆ సినిమాలో కూతుర్ని చదివించేందుకు ఒక తల్లి పడ్డ కష్టం అంతా ఇంత కాదన్నారు. చదువు రాని తల్లి తన కూతురితో పదో తరగతి వరకు చదువుతుందన్నారు. ఈ సినిమాను విద్యార్థులు తల్లిదండ్రులు అందరూ చూడాలని కోరారు. చిన్నారులు తల్లిదండ్రుల కష్టం విలువ తెలుసుకోండి.. కలలు కనండి..కష్టపడండి.. వాటిని సహకారం చేసుకోండి.. జీవితంలో ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నప్పటినుంచి విద్యార్థులు మంచి సంస్కారం అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలు మంచి పొజిషన్లో ఉండాలనీ కోరుకుంటారని వారి నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్నప్పటినుంచే లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం పరీక్ష ఉంటుందని వాటిని అధిగమించుకుంటూ ముందుకెళ్లాలని పేర్కొన్నారు. చిన్నారులు జీవితాన్ని ఎంజాయ్ చేయాలని చెడు అంశాలను పట్టించుకోకుండా మంచి ఆలోచనలు చేస్తూ మంచిని ఆస్వాదిస్తూ చదువుకోవాలన్నారు. చిన్న వయసులోనే లక్ష్యాన్ని సాధించి దాన్ని నెరవేర్చేందుకు క్రమశిక్షణతో ముందుకెళ్లాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లల ఎదుగుదల కోసం నిరంతరం కష్టపడుతుంటారని వారి నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. సమాజంలో మంచి సంస్కారవంతమైన పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు ప్రతిరోజు కష్టపడుతూ చదివిస్తున్నారని వారి కష్టాన్ని గుర్తించి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు వివిధ రకాల సినిమాలను ప్రదర్శించనున్నారు. అంతకుముందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆలపించిన చిన్నారి పిచ్చుక వీడియో ప్రదర్శనతో పాటు పంచతంత్ర బాలల చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో భగవతి స్కూల్ విద్యార్థులు ఈ చిత్రాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, అడ్వైజర్ వరాల మహేష్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ గౌతమ్ ఉపాధ్యక్షుడు సయ్యద్ ముజఫర్ భగవతి విద్యాసంస్థల చైర్మన్ రమణారావు, అన్నవరం దేవేందర్, కందుకూరి అంజయ్య, వెంకటేశం, దశరథం, సురేష్, చెన్న అనిల్ కుమార్, పీ ఎస్. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలకు




సిద్దిపేట, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 : శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల దినోత్సవ వేడుకలకు కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏం. విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ శారదా, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిఎంఅండ్ఎచ్ఓ ధనరాజ్, డిపిఓ వినోద్ కుమార్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి సాయి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని కృప భవనం, బాలసదనం, ఆశా జ్యోతి, శిశు గృహ, నిషన్ బాలసదనం పిల్లలు పాల్గొన్నారు. బాలసదనం చిన్నారుల నృత్య ప్రదర్శన తో అలరించారు. నిషన్ బాలసదనం పిల్లలు భగవద్గీత శ్లోకాలు ఆలకించారు. బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మన దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ జయంతిని పురస్కరించుకుని వారికి చిన్నారులు అంటే అమితమైన ఇష్టం సందర్భంగా ఈ రోజు బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం. ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం బాగా తీసుకోవాలనీ రోజు వ్యాయామం చెయ్యాలని తెలిపారు. ఎప్పుడూ సేఫ్టీ గా ఉండాలంటే మీరు సమాజం లో అసభ్యంగా ప్రదర్శించే ప్రక్రియలను గుర్తించేలా పిల్లలకు గుడ్ మరియు బ్యాడ్ టచ్ ల గూర్చి తెలపాలని అధికారులకు తెలిపారు. మీ పాఠశాల, గురుకుల, సమాజంలో కానీ ఎక్కడ ఎలాంటి నేరాలు నమోదైన ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన 100 కి డయల్ చెయ్యాలని తెలిపారు. చైల్డ్ కేర్ సెంటర్ లో ఉంటున్నామని బ్యాడ్ ఫీలింగ్ ఉండకుండదనీ మీ కోసం ప్రభుత్వం వివిధ ఏజెన్సీలు ప్రోత్సాహం వారి సహకారంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. రోజు సమాజం లో జరిగే విషయాలు తెలుసుకోవడం కోసం న్యూస్ పేపర్స్, పలువురు పుస్తకాలు చదవాలనీ తెలుగు, ఇంగ్లీష్, హిందీ పలు భాషలు, చుట్టు పరిసరాలలో జరుగుతున్న విషయాలు నేర్చుకోవాలని నా యొక్క విజ్ఞప్తి. సబ్జెక్ట్ జ్ఞానం కాకుండా బయట విషయాలు సైతం నేర్పించాలని ప్రతి అధికారికి తెలిపారు. ప్రతి ఒక్కరికి జీవితలో ఎలా ఉండాలనుకుంటున్నారో ఒక కల ఉండాలనీ. ఆ కలనుసాకారం చేయడంకోసం ప్రతి రోజు కష్టపడితే లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. మేము కూడా క్విజ్, పేపర్స్, బయట కాంపిటీషన్ అన్ని చూసుకుంటూ చదువుకుని ఈ స్థాయికి వచ్చాము. ఆ భద్రత భావంతో ఉండకుండదు సమాజంలో చాలా అవకాశాలు ఉన్నాయి మంచి పేరు, లక్ష్యాన్ని చేరుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో చేరుకోవాలని బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనతరం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు పిల్లలు ఆటలు బాగా ఆడాలనీ మంచి ఆహారాన్ని కడుపునిండా తినాలని, మంచిగా నిద్రపోవాలనీ జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకుని సమయం వృధా చేయకుండా చదవాలని తెలిపారు. అనంతరం బాలికల సంరక్షణకు సంబంధించిన పలు పోస్టర్ లను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

# యువతరం ద్వారానే నవ సమాజ నిర్మాణం



## మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

మెదక్, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 : శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మెదక్ లో జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన పురస్కరించుకొని రాష్ట్రీయ ఏకతా దివస్ వేడుకలను నిర్వహించడము జరిగింది. భారత్ మాతాకి జై అంటూ మెదక్ పట్టణ పుర వీధులు మార్మోగాయి.ర్యాలీ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమై రాందాస్ చౌరస్తాలో ముగిసింది.విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రాష్ట్రీయ ఏక్తా దివస్ లో భాగంగా విద్యార్థులతో దేశములో జాతీయ సమైక్యతను పెంపొందించడంలో తాము భాగస్వాములము అవుతామని ఏకతా ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రము తర్వాత 565 సంస్థానాలను భారత సమైక్యలో విలీనం చేసిన సమైక్యతవాది, మానవతావాది అని అన్నారు. పటేల్ భారత దేశ ఉక్కుమనిషిగా భావించబడి ,అనేక పదవులను అధిష్టించి, హైదరాబాద్ సంస్థానాన్ని కూడా భారత సమాఖ్యలో విలీనం చేసిన ఘనత అతనిదని, నేటి యువత సర్దార్ పటేల్ ఆదర్శాలతో ముందుకు సాగి జాతి నిర్మాణములో భాగస్వాములు కావాలని, జాతీయ సమైక్యతో పాటు అంతర్జాతీయ సమైక్యత భాగంలో భారతీయ యువత ముందు ఉండాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా ఉన్న సంస్థానాలు భారత యూనియన్ లో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారన్నారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. విద్యార్థులు మన దేశ గొప్పతనాన్ని తెలుసుకొని తమ భావి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకొని, దేశ సమగ్రతను కాపాడేందుకు సామాజిక స్పృహను అలవర్చు కోవాలన్నారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే నేడు మన దేశాన్ని ఒకే చిత్రపటంలో చూస్తున్నామని తెలిపారు. జాతీయ ఐక్యత దినోత్సవ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ ప్రగతికి కృషి చేయాలని సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లా యువజన క్రీడలు నిర్వహణ అధికార రంజిత్ రెడ్డి, డిఐఎస్ఓ రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ది ప్రెస్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట

# కమిటీ ఏకగ్రీవం

సూర్యాపేట, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 : సూర్యాపేట జిల్లా కేంద్రం కలెక్టరేట్ రోడ్డులో గల ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాలులో ది ప్రెస్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట సభ్యుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. సభ్యులందరి ఆమోదంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్టు నాయిని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్టు కందుకూరి యాదగిరి (భారతశక్తి), కోశాధికారిగా సీనియర్ జర్నలిస్టు పాల్వాయి జానయ్య (సూర్య సేన) సీనియర్ ఉపాధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్టు సుంకరబోయిన వెంకటయ్య (ఆంధ్రజ్యోతి సూర్యాపేట) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పూర్తిస్థాయి కమిటీ నియామకాన్ని సోమవారం రోజు ఎన్నుకోనున్నట్లు తెలిపారు.



రాజన్న సిరిసిల్ల, యదార్థ వాది విలేకరి, నవంబర్ 14 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ రోజూ ఓపీ, అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వివిధ వార్డుల్లో రూఫ్ లీకేజీకి మరమ్మత్తు పనులు, పోస్ట్ ఆపరేటివ్ వార్డు ఆధునీకరణ, పెయింటింగ్, ఏసీ, మరుగుదొడ్ల మరమ్మత్తు, మెష్ డోర్స్ ఏర్పాటు, మెటర్నిటీ వార్డులోని ఓపీ వద్ద పెయింటింగ్, మెష్ డోర్స్ ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇంకా ఔట్ పేషెంట్ మేల్ వార్డు మందులు తీసుకునే వద్ద షెడ్ ఏర్పాటు, అదనంగా నల్లా కనెక్షన్లు, ఆక్సిజన్ స్టోరేజ్ గదిలో పలు అభివృద్ధి పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. టీజీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో ఆయా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. సభ్యత్వ నమోదు పెంచాలని, వైద్యులు, సిబ్బంది, ఆయా శాఖల అధికారులతో నమోదు చేయాలని సూచించారు. సమీక్షలో జీ జీ హెచ్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ చికోటి సంతోష్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, డీసీ హెచ్ ఎస్ డాక్టర్ పెంచలయ్య, వైద్యులు ఆవాస్ గౌరీ, ఎం లక్ష్మీనారాయణ, సుగుణ ప్రసాద్, ఐఎంఏ ప్రెసిడెంట్ శోభారాణి, ఆర్ ఎం ఓ డాక్టర్ కపిల్ సాయి, లయన్స్ క్లబ్ బాధ్యులు నాగుల సంతోష్, రెడ్ క్రాస్ బాధ్యులు వేణు, టీజీఎంఎస్ఐడీసీ ఈఈ విశ్వ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

## శ్రీకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ - డాక్టర్ రామ్మూర్తి యాదవ్



సూర్యాపేట, యదార్థవాది విలేకరి, నవంబర్ 14 : జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తా లో రేష్మ చికెన్ షాప్ ఎదురుగా చిరుధాన్యాల హోటల్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహారం తినడం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తాయని,ప్రతిరోజు కార్బోహైడ్రేడ్లు పిజ్జాలు, బర్గర్లు తిని ఆరోగ్యాన్ని పాడుచేసుకునే ఈ రోజుల్లో బియ్యంతో కూడిన అన్నాన్ని ఎక్కువగా తినటం వలన షుగర్ క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఉన్నాయని, మరో 50 సంవత్సరాలలో ప్రతి ఇంటికి ఒక క్యాన్సర్ పేషెంట్ కచ్చితంగా ఉంటారని ప్రతి ఒక్కరూ టిఫిన్ సెంటర్ హోటల్ల లో క్యాన్సర్ కారకాలు గల ప్లాస్టిక్ ఎక్కువ వాడటం వల్ల క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఉన్నాయని అధ్యయనాలు తెలుపుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నివారించి బియ్యంతో కూడిన అన్నం ఎక్కువ గా తినకుండా చిరుధాన్యాలతో తయారు చేసిన పదార్థాలను తినటం వల్ల రోగాలబారి నుండి కాపాడుకోవచ్చని, ప్రతిరోజు ఒక అర్ధగంట వ్యాయామం, వాకింగ్ తప్పనిసరి చేయాలని అన్నారు. ప్రొ. మారపాక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యానికి మేలు చేసే చిరుధాన్యాల అన్ని రకాల అల్పాహారాలు మా వద్ద అతి తక్కువ ధరకు దొరుకుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జ్యోతికరుణాకర్, పేరెడి వెంకట్,సుదర్శన్ ,నవీన్,నాగరాజు,సైదులు, హుస్సేన్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# బాలల దినోత్సవం

### చార్లెట్ అనాథ ఆశ్రమంలో కేక్ కటింగ్, ప్యాడ్స్ కంపాక్స్‌లు పంపిణి

### దుర్గం కరుణ శ్రీ - ప్రభాకర్



సూర్యాపేట, యదార్థవాది విలేకరి, నవంబర్ 14 : సూర్యాపేట పట్టణ కేంద్రంలోని చార్లెట్ అనాథ ఆశ్రమం నందు బాలల దినోత్సవం సందర్భంగా బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పిల్లలకు స్వీట్స్ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దుర్గం కరుణశ్రీ ఆశ్రమం పిల్లలకు ప్యాడ్స్, కంపాక్స్ బాక్స్ లు పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 14 న జరుపుకుంటామని, పిల్లల హక్కులు, విద్య వారి సంక్షేమంపై అవగాహన పెంచడమే దీని ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టం అనీ, దేశ భవిష్యత్తుగా పిల్లలను భావించేవారని అన్నారు. ఈ సందర్భంగా బేతెస్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని గొప్పవారు కావాలని అన్నారు. అనంతరం ఇంత మంది పిల్లలను చేరదీసి పోషిస్తూ, ఇప్పటికే 120 మంది పిల్లలకు పైగా ఇక్కడ చదివించి, కొంతమంది నిరుపేద పిల్లలకు వివాహాలు జరిపించి, వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ఇంకా ఎన్నో చారిటీ కార్యక్రమాలు నిస్వార్థంగా ప్రజలకు అందిస్తూ సేవ చేస్తున్నా చార్లెట్ ఆశ్రమం నిర్వాహకులు జాటోత్ డేవిడ్ రాజు, రంగమ్మ లను శాలువా, మెమంటోతో ఫౌండేషన్ తరుపున ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో యడవెల్లి చిన్న వెంకటేశ్వర్లు, టాటా లైఫ్ స్టార్ హెల్త్ మ్యానేజర్ బచ్చలకూరి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# షమీకి మళ్లీ దక్కని చోటు



టీమిండియా ఫాస్ట్ బౌలింగ్ విభాగాన్ని ఏళ్ల తరబడి తన భుజాలపై మోసిన స్టార్ పేసర్ మహ్మద్ షమీ ప్రస్తుతం జట్టులో లేకపోవడంపై పెద్ద చర్చ జరుగుతోంది. రంజీ ట్రోఫీలో బెంగాల్ తరఫున అద్భుతంగా రాణించినప్పటికీ.. షమీకి భారత టెస్ట్ జట్టులో చోటు దక్కలేదు. ఈ అంశంపై దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు ముందు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పందించాడు. మహ్మద్ షమీ సామర్థ్యాన్ని జట్టు యాజమాన్యం గౌరవిస్తున్నప్పటికీ.. యువ పేసర్ల ఇటీవల ప్రదర్శనను విస్మరించలేమని గిల్ స్పష్టం చేశాడు.భారత్, దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ నవంబర్ 14 నుంచి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభం కానుంది. డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్ల పట్టికలో భారత్ తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడానికి ఈ సిరీస్ అత్యంత కీలకం. కోల్‌కతా టెస్ట్‌కు ముందు జరిగిన మీడియా సమావేశంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. "డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు చేరడానికి ఈ టెస్ట్ మ్యాచ్‌లు చాలా కీలకం. దక్షిణాఫ్రికా చాలా బలమైన ఛాంపియన్ జట్టు. ఆస్ట్రేలియాపై ఆడిన తర్వాత వెంటనే రెడ్ బాల్ క్రికెట్‌కు మారడం శారీరకంగా, మానసికంగా కష్టమే అయినా, ప్రొఫెషనల్‌గా దాన్ని ఎదుర్కోవాలి," అని అన్నాడు.అనుభవజ్ఞుడైన మహ్మద్ షమీ లేకపోవడంపై ప్రశ్నించగా.. గిల్ చాలా వ్యూహాత్మకంగా సమాధానం ఇచ్చాడు. "షమీ భాయ్ లాంటి బౌలర్లు చాలా అరుదుగా ఉంటారు. కానీ మేము ప్రస్తుతం జట్టులో ఉన్న ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, బుమ్రా, సిరాజ్ వంటి ఆటగాళ్ల ఇటీవల అద్భుత ప్రదర్శనను విస్మరించలేము." అని అన్నాడు. ఈ కామెంట్స్‌తో జట్టు యాజమాన్యం షమీ స్థానంలో యువ పేసర్లు ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణపై పూర్తి విశ్వాసం ఉంచిందని స్పష్టమవుతోంది. షమీ ఎంపిక గురించి తుది నిర్ణయం సెలెక్టర్లదే అని చెబుతూనే, గిల్ తన నలుగురు పేసర్ల బృందంపై పూర్తి నమ్మకాన్ని ప్రదర్శించాడు.కెప్టెన్‌గా కోల్‌కతాలో అడుగు పెట్టడంపై శుభ్‌మన్ గిల్ తన భావోద్వేగాలను పంచుకున్నాడు."కోల్‌కతా నగరం నాకు చాలా ప్రత్యేకమైనది, నా ఐపీఎల్ కెరీర్ ఇక్కడే మొదలైంది. ఈ నగరం పంజాబ్ లాగే అనిపిస్తుంది. గతంలో పింక్ బాల్ టెస్ట్‌కు జట్టులో ఉన్నా ఆడలేదు. ఇప్పుడు కెప్టెన్‌గా ఇక్కడ ఆడటం చాలా ప్రత్యేకమైన అనుభూతి" అని గిల్ చెప్పాడు.కెప్టెన్సీ సమయంలో తన బలంపై నమ్మకం ఉంచుతానని, జట్టు కూర్పు విషయంలో అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకుంటానని తెలిపాడు. పిచ్ అంచనా: ఈడెన్ గార్డెన్స్ వికెట్ సాధారణ భారత పిచ్‌లా ఉందని, సాయంత్రం వేళ వెలుతురు తగ్గే సమయాల్లో ఫాస్ట్ బౌలర్లకు సహాయం లభించినప్పటికీ, భారత పరిస్థితుల్లో స్పిన్నర్లే ఆట ఫలితాన్ని నిర్ణయిస్తారు అని గిల్ అంచనా వేశాడు. గిల్ జట్టులోని నాణ్యమైన ఆల్‌రౌండర్ల బలం గురించి నమ్మకంగా మాట్లాడాడు. అయితే అదనపు ఆల్‌రౌండర్ లేదా అదనపు స్పిన్నర్ (అక్షర్ పటేల్ లేదా కుల్దీప్ యాదవ్) ఎంపిక అనేది ఒక సవాలుతో కూడుకున్నదని అంగీకరించాడు. "నేను ఇప్పుడిప్పుడే కెప్టెన్‌గా ఇవన్నీ నేర్చుకుంటున్నాను," అని గిల్ వ్యాఖ్యానించడం గమనార్హం.

# జట్టులో ప్రయోగాలు చేయడం ఆపరా?

## మేనేజ్‌మెంట్‌పై ఆకాశ్ చోప్రా విమర్శలు

టీమిండియా మేనేజ్‌మెంట్‌పై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా విమర్శలు గుప్పించాడు. జట్టులో ప్రయోగాలు చేయడం ఆపరా? అని ప్రశ్నించాడు. బ్యాటర్లతో మ్యూజికల్ చైర్ ఆడటం సరికాదని అభిప్రాయపడ్డాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా జరుగుతున్న తొలి మ్యాచ్‌లో టీమిండియా నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగింది. స్పెషలిస్ట్ బ్యాటర్ సాయి సుదర్శన్ స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ అయిన వాషింగ్టన్ సుందర్‌ను తీసుకుంది. అయితే ఈ నిర్ణయాన్ని ఆకాశ్ చోప్రా తప్పుబట్టాడు. మూడో స్థానంలో మ్యూజికల్ చైర్ ఆడటం సరికాదన్నాడు. సాయి సుదర్శన్‌ను తుది జట్టులో ఆడించలేనప్పుడు జట్టులోకి ఎందుకు తీసుకున్నారు? అని ప్రశ్నించాడు.'ఢిల్లీలో అతను ఆడిన ఇన్నింగ్స్ విషయంలో సంతృప్తిగా లేనప్పుడు జట్టులోకి ఎందుకు తీసుకున్నారు. జట్టులో 15 మంది సభ్యులు ఉండాలని సాయి సుదర్శన్‌ను తీసుకోవడం సరికాదు. మూడో స్థానంలో విపరీతమైన ప్రయోగాలు చేయడం ఆపరా? ఎవరైనా ఆటగాడు స్క్వాడ్‌లో ఉండి, తుది జట్టులో లేకుంటే.. అతనిలో నైపుణ్యం లేదని కాదు. ఆటగాళ్లను సన్నద్ధులను చేయడంలో తప్పులేదు. కానీ.. మూడో స్థానాన్ని మ్యూజికల్ చైర్‌లా మార్చకూడదు. ఇంతకుముందు కరుణ్ నాయర్ ఆడాడు. తర్వాత అభిమన్యు ఈశ్వరన్‌ను ఆడిస్తారేమో'అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.సాయి సుదర్శన్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను ఆడించడంపై అనిల్ కుంబ్లే కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. జట్టులో స్పెషలిస్ట్ బ్యాటర్లు ముగ్గురు మాత్రమే ఉన్నారని, ఆల్‌రౌండర్లతోనే జట్టు నిండిపోయిందన్నాడు. మూడు ఫార్మాట్లలో టీమిండియా ఇదే ఫార్ములాను అనుసరిస్తుందని చెప్పాడు.



# దోహాలో వైభవ్ సూర్యవంశీ ఊచకోత

టీమ్ ఇండియా యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ స్థాయిలో తన సత్తా చాటుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ టోర్నమెంట్‌లో వైభవ్ అద్భుత ప్రదర్శన చేశాడు. లీగ్ మ్యాచ్‌లో భాగంగా జరిగిన పోరులో సంచలన శతకం నమోదు చేసి, భారత క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. ఈ టోర్నమెంట్‌లో అఫ్ఘానిస్థాన్ 'ఏ' జట్టుతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 32 బంతుల్లోనే సెంచరీ మార్కును చేరుకున్నాడు. ఈ సెంచరీ టీ20 క్రికెట్‌లో భారతీయ ఆటగాడు సాధించిన సంయుక్త రెండో వేగవంతమైన శతకంగా నమోదైంది. ముఖ్యంగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన టోర్నమెంట్‌లో, భారత్ తరఫున అత్యంత వేగవంతమైన సెంచరీల జాబితాలో వైభవ్ స్థానం సంపాదించాడు. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ మ్యాచ్‌లో యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా ఎ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కేవలం 32 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. తన ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 9 సిక్సర్లు బాదాడు. కేవలం 17 బంతుల్లోనే అర్థ సెంచరీ పూర్తి చేసుకున్న వైభవ్.. ఆ తర్వాత 15 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. మరో ఓపెనర్ ప్రియాంష్ ఆర్య 6 బంతుల్లో 10 పరుగులు చేసి అవుట్ కావడంతో ఇండియా ఎ జట్టు తొలి వికెట్ త్వరగానే పడిపోయింది. ఇంతలో, వైభవ్ తన పోరాటం ఏమాత్రం ఆపలేదు. మరో ఎండ్‌లో నమన్ ధీర్ కూడా అతనికి మద్దతు ఇచ్చాడు. అతను కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు.ప్రియాంష్ ఆర్య రూపంలో ఇండియా ఎ జట్టు తొలి వికెట్‌ను కేవలం 16 పరుగుల వద్ద కోల్పోయింది. ఈలోగా, వైభవ్ సూర్యవంశీ 300 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తున్నాడు. కేవలం 10 ఓవర్లలోనే భారత్ 150 పరుగుల మార్కును దాటింది. వైభవ్ సెంచరీ చేరుకునే సమయానికి, అతను కేవలం 7 డాట్ బాల్స్ మాత్రమే ఎదుర్కొన్నాడు. లేకపోతే, అతను ప్రతి బంతిని ఫోర్ లేదా సిక్స్ కొట్టేవాడని అనిపించింది. చాలా వరకు, అతను ఈ మిషన్‌లో విజయం సాధించాడు. అవతలి చివరలో నిలబడి ఉన్న నమన్ ధీర్ దానిని పూర్తిగా ఆస్వాదిస్తున్నాడు.వైభవ్ కేవలం 42 బంతుల్లోనే 144 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 11 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లో ఎక్కువ సిక్సర్లు, తక్కువ ఫోర్లు బాదడం చూడటం చాలా అరుదు. అతని స్ట్రైక్ రేట్ 342.86గా ఉంది. నమన్ ధీర్ 23 బంతుల్లో 34 పరుగులు చేశాడు.



# 15 ఏళ్ల నుండి కెమెరా ముందే.. ఇంజక్షన్స్ రూమర్ పై క్లారిటీ!

ఫిలిం ఇండస్ట్రీలో మిల్కీ బ్యూటీగా పేరు సొంతం చేసుకుని అతి తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ దక్కించుకుంది తమన్నా భాటియా. శ్రీ అనే సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. హ్యాపీడేస్ సినిమాతో భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ప్రభాస్, రామ్ చరణ్ , అల్లు అర్జున్, నాగచైతన్య వంటి హీరోలతో కలిసి నటించడమే కాకుండా చిరంజీవి వంటి సీనియర్ హీరోలతో కూడా నటించి ప్రేక్షకులను మెప్పించింది. ముఖ్యంగా రెండు తరాల హీరోలతో స్క్రీన్ పంచుకున్న హీరోయిన్స్ జాబితాలో ఒకరిగా పేరు సొంతం చేసుకుంది తమన్నా. ఇదిలా ఉండగా సడన్గా బరువు పెరిగిపోయి మళ్లీ బరువు తగ్గడంతో ఈమెపై కొన్ని రకాల రూమర్స్ స్ప్రెడ్ అయిన విషయం తెలిసిందే. అందంగా, స్లిమ్ముగా కనిపించడం కోసం గత కొన్ని సంవత్సరాలుగా తమన్న ఇంజక్షన్ వాడుతోంది అంటూ పెద్ద ఎత్తున రూమర్స్ వైరల్ అయ్యాయి. దీనికి తోడు తన ప్రియుడు విజయ్ వర్మతో ప్రేమలో ఉన్నప్పుడు ఫిట్నెస్ పై ఫోకస్ పెట్టని ఈమె... సడన్ గా లవ్ లో బ్రేకప్ అయిన తర్వాత మళ్లీ కెరియర్ పై ఫోకస్ పెట్టడానికి జిమ్ లో తెగ కష్టపడుతూ ఫిట్నెస్ పై ఫోకస్ పెట్టింది అంటూ పెద్ద ఎత్తున వార్తలు వైరల్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తమన్నా స్పందిస్తూ రూమర్స్ కి ఒక్క మాటతో చెక్ పెట్టింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్నా మాట్లాడుతూ.." 15 ఏళ్ల నుండి నేను కెమెరా ముందే నటిస్తూ ఉన్నాను. నా లైఫ్ లో ఎక్కువ భాగం కెమెరా ఉండే ఉన్నాను. ఈ విషయం అందరికీ తెలుసు. ఇందులో దాచడానికి కూడా ఏమీ లేదు. ముఖ్యంగా అప్పుడు ఎలా ఉన్నానో.. ఇప్పుడు కూడా అలాగే ఉన్నాను. మనిషి అన్నాక మార్పులు సహజం. ముఖ్యంగా ఆడవారిలో ప్రతి ఐదేళ్లకు ఒకసారి మార్పులు వస్తాయి. అటు కోవిడ్ సమయంలో కూడా శారీరకంగా నేను దెబ్బ తిన్నాను. అప్పుడే వెయిట్ లాస్ కోసం ఎంతో కష్టపడ్డాను" అంటూ తెలిపి ఇంజక్షన్స్ తీసుకుంది అంటూ వస్తున్న వార్తలపై ఒక్కసారిగా క్లారిటీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఏది ఏమైనా తనపై వచ్చిన రూమర్స్ కి గట్టి కౌంటర్ ఇచ్చిందని చెప్పవచ్చు. తమన్నా విషయానికి వస్తే.. ప్రస్తుతం ఒకవైపు స్పెషల్ సాంగ్స్ చేస్తూనే.. మరొకవైపు ఫీమేల్ ఓరియంటెడ్ చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం ఈమె నటిస్తున్న చిత్రాల విషయానికి వస్తే.. హిందీలో ఓ రోమియో, రేంజర్, రాగిణి ఎంఎంఎస్ 3, వివాన్ వంటి చిత్రాలతో పాటు విశాల్, సుందర్ సీ కాంబోలో వస్తున్న ఒక సినిమాలో నటించబోతోంది. మొత్తానికి అయితే తమన్నా వరుస చిత్రాలతో బిజీగా మారిపోయిందని చెప్పవచ్చు.



# ఈ నెలాఖరులో స్పిరిట్ రెగ్యులర్ షూటింగ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా అప్‌డేట్ అంటూ అనౌన్స్‌మెంట్‌ను వీడియోను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి దర్శకుడు సందీప్ రెడ్డి వంగ స్పందించాడు. ఈ సినిమా షూటింగ్‌ను నవంబర్ ఎండింగ్‌లో ప్రారంభించ బోతున్నట్లు సందీప్ రెడ్డి వెల్లడించాడు. నవంబర్ తర్వాత రెగ్యులర్ షూటింగ్ ఉండబోతుందని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నమని సందీప్ తెలిపాడు. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ తండ్రి పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను సందీప్ ఖండించాడు. ఇక ఈ చిత్రంలో యానిమల్ భామ తృప్తి డిమ్రి కథానాయికగా నటించబోతుంది.

# రివాల్వర్ రీటాగా వస్తోన్న కీర్తి సురేశ్

విభిన్న పాత్రలతో దూసుకుపోతున్న అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ సినిమాకు కె. చంద్రు దర్శకత్వం వహిస్తుండగా.. సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కీర్తి సురేశ్ ఈ సినిమాలో 'రీటా' అనే సామాన్య మధ్యతరగతి యువతి పాత్రలో కనిపించనుంది. అనూహ్య పరిస్థితుల కారణంగా ఆమె తుపాకీ (రివాల్వర్) పట్టుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత ఆమె ఎలాంటి సాహసాలు, సవాళ్లు ఎదుర్కొంది అనేది ప్రధాన కథాంశం. ఇది కామెడీ అంశాలతో కూడిన పక్కా యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా రాబోతుంది.



EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, **BINGI SATHAIAH** YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM
TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519